మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

సోమవారం MONDAY 3.2.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10+4 Pages: 10+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 239 ‖ వెల (Price) రూ.6.50 | వసంత పంచమి

సోమవారం, సూర్యోదయం: 6-47, సూర్యాస్తమయం: 6-12. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం శుక్ల పక్షం తిథి: పంచమి ఉదయం 6-54 వరకు, తదుపరి షష్ఠి తెల్లవారుజామున 4-38 వరకు. నక్షత్రం: రేవతి రాత్రి 11-16 వరకు. వర్జ్యం: పగలు 12-04 నుంచి పగలు 1-33 వరకు. రాహుకాలం: ఉదయం 8-13 నుంచి ఉదయం 9-39 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-52 నుంచి పగలు 1-38 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-09 నుంచి పగలు 3-54 వరకు. అమృతకాలం: రాత్రి 9-02 నుంచి రాత్రి 10-31 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




## అమ్మాయిలు అద్వితీయం

అండర్-19 టీ20 ప్రపంచకప్ విజేత భారత్ > 10



## అభిషేక్ విశ్వరూపం

- 37 బంతుల్లో ధనాధన్ సెంచరీ
- ఫాస్టెస్ట్ సెంచరీ తృటిలో మిస్
- 20 ఓవర్లలో భారత్ 247/9
- ఇంగ్లండ్‌పై భారీ విజయం

> 10



బీసీ ముసలం

ఆదివారం రాష్ట్ర సచివాలయంలో ప్రణాళిక శాఖ ద్వారా అందిన కులగణన తుది నివేదికను విడుదల చేస్తున్న మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, సీతక్క

# బీసీలు 46.25 శాతమే!

- ముస్లిం బీసీలు కలిపితే మొత్తం 56.33 శాతం
- 96.9 శాతం మంది ఇచ్చిన డాటాతో సర్వే పూర్తి
- 16 లక్షల మంది వివరాలు సేకరించలేకపోయాం
- రేపు క్యాబినెట్‌లో చర్చ.. తర్వాత అసెంబ్లీ ముందుకు
- వివరాలను వెల్లడించిన సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్

హైదరాబాద్, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో బీసీల జనాభా 46.25 శాతమని, 10.08 శాతం ఉన్న ముస్లిం బీసీలను కలుపుకొంటే మొత్తం 56.33 శాతమని రాష్ట్ర ప్రణాళిక శాఖ సర్వే లెక్కతేల్చినట్టు క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్, సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్ర జనాభా మొత్తంగా 3.70 కోట్ల మంది కాగా, వారిలో 16 లక్షల మంది (3.1శాతం) సర్వేలో పాల్గొనలేదని, మిగతా 3.54 కోట్ల మంది వివరాలను సేకరించినట్టు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో గత నవంబర్‌లో ఇంటింటి సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల) నిర్వహించిన విషయం తెలిసిందే. సర్వేకు సంబంధించిన నివేదికను ప్లానింగ్‌శాఖ పుస్తకం రూపంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘానికి ఆదివారం అందజేసింది. ఈ సందర్భంగా > 5వ పేజీలో

| | |
|---|---|
| రాష్ట్రంలోని మొత్తం కుటుంబాలు | 1.15 కోట్లు |
| సర్వే చేసిన కుటుంబాలు | 1.12 కోట్లు |
| సర్వేకు దూరంగా ఉన్న కుటుంబాలు | 3.1% |

సర్కారు లెక్కల ప్రకారం

| | |
|---|---|
| 46.25% | బీసీలు |
| 10.08% | ముస్లిం బీసీలు |
| 15.79% | ఓసీలు |
| 17.43% | ఎస్సీలు |
| 10.45% | ఎస్టీలు |

సంపూర్ణం కాని సర్వే.. సమగ్రం అవుతుందా? వందశాతం పూర్తికాకుండానే నివేదికకు సంపూర్ణత సిద్ధిస్తుందా? కులగణన నివేదిక విషయంలో మాత్రం ప్రభుత్వం అదే చెప్తున్నది. అలాగే చేస్తున్నది. ఇంటింటి సర్వే పూర్తికాకుండానే కులగణన నివేదిక సిద్ధమైపోయింది. 1.03 లక్షల ఇండ్లు తలుపులు వేసి ఉండడం, 1.68 లక్షల కుటుంబాలు సర్వేలో పాల్గొనడానికి సంకోచించడం, 84,137 ఇండ్లు నివాసేతరంగా ఉండటం వంటి సమస్యలతో 3.1 లక్షల కుటుంబాల వివరాలను, మొత్తంగా 16 లక్షల జనాభా వివరాలను సేకరించలేదని ప్రభుత్వమే చెప్తున్నది. మరి అసమగ్ర సర్వేను పట్టుకొని తుది నివేదిక ఎలా ఇస్తారని ఇప్పుడు బీసీ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఇలాంటి తప్పులతడక నివేదికను సర్కారు ఆమోదిస్తే.. అంతిమంగా బీసీ వర్గాలకు అన్యాయం చేసినట్టే అవుతుందని హెచ్చరిస్తున్నారు.



# సర్వే నివేదిక తప్పుల తడక

## ఓబీసీ రిజర్వేషన్ల కోసం ఉద్యమం

- జనగణనతోపాటు కులగణన చేపట్టాలి
- బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే
- బీఆర్ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- సూరజ్ మండల్, జాతీయ నేతలతో భేటీ

## కవితతో బీసీ సంఘాల భేటీ

కుల గణన సర్వే నివేదికపై చర్చ

## 42% కోటా ఇయ్యకుంటే రణరంగమే

- స్థానిక ఎన్నికల్లో బీసీల వాటా ఇవ్వాల్సిందే
- లేకుంటే ప్రభుత్వాన్ని వదిలిపెట్టం: కృష్ణయ్య

## సమగ్ర సర్వే 50 శాతం కూడా పూర్తికాలే > 5

బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం

పూర్తికాకుండానే లెక్కతేల్చిన సర్కార్.. బీసీ సంఘాల ఆగ్రహం

- ఇండ్లకు ఇండ్లు వదిలేసి.. సర్వే ముగిసిందంటారా?
- అరకొర సమాచార సేకరణతో సమగ్రత సాధ్యమా?
- సర్కారు లెక్కలు, క్షేత్రస్థాయి డాటా పోల్చిచూశారా?
- 3 శాతం మంది వివరాల్లేకుంటే చెల్లుబాటవుతదా?
- రాష్ట్ర ప్రభుత్వానికి సామాజికవేత్తల సూటి ప్రశ్నలు
- అర్బన్ ఏరియాల్లో 40 శాతమైనా పూర్తికాని సర్వే
- స్టిక్కరింగ్ చేసినా డాటా సేకరించని ఇండ్లు ఎన్నో!
- కులగణన నివేదికపై వెల్లువెత్తుతున్న అభ్యంతరాలు
- సర్కారు తీరుపై మండిపడుతున్న బీసీ సంఘాలు
- ఇకనైనా సమగ్ర సర్వే చేపట్టాలని నేతల డిమాండ్

హైదరాబాద్, ఫిబ్రవరి2 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా ప్రకటించిన ఇంటింటి సర్వే గణాంకాలపై సామాజికవేత్తలు, బీసీ సంఘాల నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. 96.9 శాతం సర్వే పూర్తిచేశామని, 3.1 కుటుంబాల వివరాలను సేకరించలేదని చెప్పడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. క్షేత్రస్థాయిలో సర్వే మొత్తం తప్పులతడకగా కొనసాగిందని నిప్పులు చెరుగుతున్నారు. ఎన్యుమరేటర్లు అరకొర సమాచారాన్నే సేకరించారని, శాస్త్రీయత లేకుండా చేశారని, పకడ్బందీగా నిర్వహించలేదని, కచ్చితమైన లెక్కలు వచ్చే అవకాశమే లేదని చెప్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి మరోసారి వివరాలు సేకరించాలని డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇంటింటి సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, కుల)ను నవంబర్ 6 నుంచి ప్రారంభించింది. ఇండ్ల స్టిక్కరింగ్ మొదలు, సర్వే మొత్తం తప్పుల తడకగా ఉన్నదని సామాజిక వేత్తలు, కులసంఘాల నేతలు ఆగ్రహం > 5వ పేజీలో



రియల్ ఎస్టేట్ సంక్షోభంతో ఆత్మహత్య చేసుకున్న బిల్డర్ వేణుగోపాల్‌రెడ్డి నివాసానికి ఆదివారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి వెళ్లి, కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న మాజీమంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే వివేకానంద తదితరులు

# బిల్డర్‌ది సర్కారు హత్యే

- కాంగ్రెస్ అసమర్థతతోనే రియల్ ఎస్టేట్ కుదేలు
- రాష్ట్రంలో బిల్డర్లకు అప్పు పుట్టని పరిస్థితి నెలకొన్నది
- హైడ్రా భయంతో హైదరాబాద్‌లో ప్లాట్లు కొంటలేరు
- నగరాన్ని పదేండ్లలో రోల్ మోడల్‌గా మార్చిన కేసీఆర్
- ఏడాదిలోనే విశ్వనగర ఖ్యాతిని దిగజార్చిన రేవంత్
- వేణుగోపాల్ రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
- బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్
- బాధిత కుటుంబానికి పార్టీ నేతలతో కలిసి పరామర్శ
- రాష్ట్రాన్ని ఆత్మహత్యల తెలంగాణగా మారుస్తరా: కేటీఆర్


హైదరాబాద్ సిటీ బ్యూరో/ మెదక్, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ): కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట : 14 నెలలుగా రియల్ ఎస్టేట్‌లో నష్టాలు రావడం వల్ల అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్న బిల్డర్ వేణుగోపాల్‌రెడ్డిది ప్రభుత్వ హత్యేనని, కాంగ్రెస్ సర్కారు అసమర్థత వల్లే రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీలో వేణుగోపాల్ రెడ్డి కుటుంబాన్ని ఎమ్మెల్యే వివేకానందగౌడ్, బీఆర్ఎస్ నాయకుడు ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో కలిసి హరీశ్‌రావు ఆదివారం పరామర్శించారు. వారికి బీఆర్ఎస్ అన్ని విధాలా అండగా ఉంటుందని, అధైర్యపడొద్దని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ వేణుగోపాల్‌రెడ్డి కుటుంబం ఆవేదన చూస్తుంటే హృదయం ద్రవించి వేస్తున్నదని భావోద్వేగానికి లోనయ్యారు. 39 ఏండ్ల యువ బిల్డర్ > 3వ పేజీలో

# రగిలే లీడర్.. కుమిలే క్యాడర్

## రోజురోజుకూ దిగజారుతున్న కాంగ్రెస్ పరిస్థితి

- ప్రభుత్వ, పార్టీ పెద్దల తీరుపై శ్రేణుల గుస్సా
- అధికారం ఉన్నా ఫలితం లేదని నైరాశ్యం
- చిన్నాచితకా పనులు కావాలన్నా కష్టమే!
- కేసీఆర్ హయాంలోనే అందిన రైతుబంధు
- ఇప్పుడు అవేవీ రావట్లేదని మండిపాటు
- కాంట్రాక్టులు, కమీషన్లు ఐదారుగురికేనట
- బీఆర్ఎస్ సర్కార్‌లో పనులన్నీ జరిగినయ్
- ఇప్పుడు వ్యవస్థ మొత్తం కుప్ప కూలింది
- తమ సంగతేందని ప్రశ్నిస్తున్న కార్యకర్తలు
- జెండా ఎందుకు మోయాలె అంటూ ఆగ్రహం
- మంత్రులూ ముఖం చాటేస్తున్నారని ఆవేదన
- తమనుంచీ లంచాలు అడుగుతున్నరని ఫైర్
- కాంగ్రెస్ సర్వే 1000 శాతం నిజమని స్పష్టం

ఒకవైపు అసమ్మతి కార్చిచ్చు.. మరోవైపు సర్వేల్లో ప్రస్ఫుటిస్తున్న ప్రజా వ్యతిరేకత.. వెరసి కాంగ్రెస్ క్యాడర్‌లో అంతర్మథనం మొదలైంది. కొందరు మంత్రుల అవినీతి, కొందరు ఎమ్మెల్యేల అసంతృప్తి.. క్యాడర్‌ను పూర్తిగా నైరాశ్యంలోకి నెట్టింది. ప్రభుత్వం తమదేనని చెప్పుకోవడమేగాని పథకాల్లోనూ వారికి దక్కిందేమీ లేదు. కేసీఆర్ హయాంలో పార్టీలతో సంబంధం లేకుండా తమకు దక్కిన సంక్షేమ ప్రయోజనాలు కూడా కాంగ్రెస్ సర్కారు కోతలు, కొర్రీలతో దక్కకుండా పోతున్నాయన్నది అత్యధికుల అభిప్రాయం. దీనికితోడు ఏండ్ల తరబడి పార్టీ కోసం శ్రమించిన తమను కాదని.. పక్క పార్టీల నుంచి వచ్చి చేరిన వలస ఎమ్మెల్యేలు, నేతలకు పెద్దపీట వేస్తుండటం కూడా వారిని తీవ్ర ఆవేదనకు గురిచేస్తున్నది. > 8



## అవును.. మేం కలిశాం



- ఫండ్స్‌పై మాట్లాడుకొనేందుకు కూర్చున్నాం
- మంత్రులకే ఎక్కువ ఫండ్స్ వెళ్తున్నయి
- సీఎం, కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జితో చర్చల తర్వాత అన్ని విషయాలు చెప్తాం
- రహస్య భేటీపై పెదవి విప్పిన అనిరుధ్‌రెడ్డి
- అటు అధిష్ఠానానికీ తాకిన కుంపటి సెగ!
- రంగంలోకి కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జి
- నేడు హైదరాబాద్‌కు దీపాదాస్ మున్షీ
- అసంతృప్త ఎమ్మెల్యేలతో భేటీ?
- నాకూ మెసేజ్ వచ్చింది:రాజేందర్‌రెడ్డి

## ఏప్రిల్ 1 నుంచి జేఈఈ మెయిన్స్-2

షెడ్యూల్ విడుదల చేసిన ఎన్టీఏ
25 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు > 7

## వర్గీకరణ చేయకుంటే సర్కార్‌ను కూల్చేస్తం

సుప్రీంకోర్టు తీర్పు వచ్చి 5 నెలలైనా చర్యలేవి? > 3

మాదిగలంటే కాంగ్రెస్‌కు చులకన

మందకృష్ణ మాదిగ ఆగ్రహం


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb FRESH CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 66 | 103 | 181 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 125 | 206 |

Conditions Apply.
Issued in the interest of consumers


# బాబాయ్, అబ్బాయ్.. కన్నుపడితే 'క్రష్'

గనులను మింగుతున్న అన 'కొండ'లు

- ఇసుక క్వారీలు, స్టోన్ క్రషర్లపై కన్ను
- సగానికిపైగా క్వారీలు, గనుల చెర
- ఇవ్వకపోతే బెదిరింపులు, దాడులు
- కేసులు పెట్టి, ఫైన్ విధించి దారికి..!
- ముఖ్యనేత బాటలోనే అనుచరగణం
- 50% రాయించుకుంటున్న నేతలు
- లబోదిబోమంటున్న వ్యాపార వర్గాలు

తొలుత గనులను వదులుకోవాలని బెదిరిస్తారు. ఇవ్వకుంటే వాటా అయినా ఇవ్వాలని హుకుం జారీ చేస్తారు. అదీ ఇవ్వకపోతే అధికారులను ప్రయోగిస్తారు. దారికి రాకుంటే దాడులు చేయిస్తారు. భారీ జరిమానాలు వేయించి, విద్యుత్తు కనెక్షన్లను పీకేయించి, క్వారీలు, ఇసుక ర్యాంపుల నుంచి వెళ్లే వాహనాలపైనా జరిమానాలు విధించి.. ఇతర వ్యాపారాలపైనా దాడులు చేయించి దారిలో పెట్టుకుంటారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో గనులను అనకొండలు మింగుతున్నాయి. 'చేతి'లో ఉన్న అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డంగా క్వారీలు, క్రషర్ల మీదపడుతున్నాయి. ముందుగా బెదిరింపులతో మొదలుపెట్టి తర్వాత కేసులు, దాడులతో హడలెత్తించి ఆనక మొత్తానికే 'హస్త'గతం చేసుకుంటున్నాయి. ఇప్పుడు రాష్ట్రంలో గనులను నడుపుతున్న యజమానులకు బాబాయ్-అబ్బాయ్ భయం పట్టుకున్నది. వీరి కన్ను తమపై పడకుండా > 2వ పేజీలో

## న్యాక్ రేటింగ్‌కు లంచాలు

- కేఎల్ యూనివర్సిటీ యాజమాన్యంపై కేసు నమోదు
- దేశవ్యాప్తంగా 20 చోట్ల సీబీఐ బృందాల సోదాలు
- 10 మంది న్యాక్ తనిఖీ కమిటీ సభ్యుల అరెస్ట్ > 6



# టారిఫ్ వార్

- చైనా, కెనడా, మెక్సికోపై భారీగా సుంకాలు విధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్
- ప్రతీకార చర్యలకు దిగిన కెనడా ప్రధాని
- అమెరికా దిగుమతులపై 25% సుంకం
- తామూ సుంకాలు విధిస్తామన్న మెక్సికో
- డబ్ల్యూటీవోను ఆశ్రయిస్తామన్న చైనా

వాషింగ్టన్, ఫిబ్రవరి 2: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనీ చేశారు. ఆయా దేశాల దిగుమతులపై భారీ సుంకాలు విధిస్తామంటూ మొదటి నుంచి చెబుతున్న అగ్రరాజ్య అధినేత.. ఆ హెచ్చరికలను నిజం చేశారు. కెనడా, మెక్సికో దిగుమతులపై 25 శాతం, చైనాపై 10 శాతం సుంకాలు విధించే దస్త్రంపై శనివారం సంతకం చేశారు. దీంతో ప్రపంచ దేశాల మధ్య ట్రేడ్ వార్‌కు తెరలేచింది. దీనికి ప్రతిస్పందనగా కెనడా ప్రతీకార చర్యలకు దిగింది. అమెరికా నుంచి తమదేశానికి > 6వ పేజీలో

# సత్తుపల్లిలో రోజంతా హైటెన్షన్



వేంసూరు పోలీసుల అదుపులో ఉన్న బీఆర్ఎస్ నాయకులతో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

- కాంగ్రెస్-బీఆర్ఎస్ నేతల సవాళ్లు, ప్రతి సవాళ్లు
- బహిరంగ చర్చ నేపథ్యంలో బీఆర్ఎస్ నేతల అరెస్టు
- తెల్లవారుజామునే ఇండ్లలోకి చొరబడి అదుపులోకి
- సర్కారు ముందస్తు అరెస్టుల తీరుపై బీఆర్ఎస్ ఫైర్.
- ఒత్తిడితో చివరికి కాంగ్రెస్ నాయకుల అరెస్టు > 3
- మధ్యాహ్నం తరువాత విడుదల.. చల్లారని ఉద్రిక్తత